పాఠశాల విద్యను బలోపేతం చేయాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 6 : జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయాలని నిర్మల్ కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ కమిటీల నిర్వహణపై సమీక్షాసమావేశం నిర్వహించి మాట్లాడారు. చేశారు. జిల్లాలో672 పాఠశాలల్లో కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఫైజాన్‌అహ్మద్, అధికారులు రవీందర్ రెడ్డి, విజయలక్ష్మి, బాబురావు, గోవింద్, అశోక్‌కుమార్, శంకరయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసతులపై సమావేశం..

కలెక్టరేట్‌లో ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా ,ట్రైనీ కలెక్టర్ వికాస్ మహతో, పీఆర్ ఈఈ ,ఆర్‌అండ్‌బీ ఈఈ, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎంఏయూడీ, ఈడబ్ల్యూ ఐడీసీ, డీఈవో, అధికారులతో కలిసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీతో మౌలిక వసతుల కల్పనపై సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫైనల్ ఎస్టిమేషన్ నివేదికలు త్వరగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

బోథ్‌లో అధికారుల సమావేశం..

బోథ్, ఏప్రిల్ 6: పాఠశాలల్లో అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎంపీడీవో రమేశ్ సూచించారు. బోథ్‌లోని రైతు వేదిక భవనంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల వైర్మెన్లు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమాక్య అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి సవంతాబాయి, డీఈఈ శంకర్, ఏపీఎం మాధవ్ పాల్గొన్నారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ, ఏప్రిల్ 6 : ఇచ్చోడ తహసీల్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ కమిటీలు, ఉపాధ్యాయులతో ఎంఈవో రాథోడ్ ఉదయ్‌రావ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో సాయిప్రసాద్, ఆదర్శ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నార్నూర్, గాదిగూడలో..

నార్నూర్, ఏప్రిల్ 6 : నార్నూర్ ఎంపీడీవో కార్యాలయం, గాదిగూడ మండలం లోకారి(కే) రైతు వేదికలో ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాల అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంఈవో రాపెల్లి ఆశన్న, ఐటీడీఏ ఏఈ రాథోడ్ సునీల్, ఎంపీవోలు ఆనంద్, రమేశ్, ఐకేపీ ఏపీఎంలు మైస రమేశ్, మాధవి, సంఘాల సభ్యులున్నారు.

జైనథ్‌లో..

జైనథ్, ఏప్రిల్ 6 : జైనథ్ రైతువేదికలో ఎంఈవో గంగుల శ్రీనివాస్, ఎంపీడీవో రవీంద్రనాథ్ సమావేశం నిర్వహించారు. ఐకేపీ ఏపీఎం భగవాండ్లు, ఏఈ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు, వీవో నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the general public hereby informed that **Sri.Suryavamshi Deepak S/o.Laxman, Occ: Business R/o.H.No.1-5-46/1, Ambedkar Nagar, Bhainsa, Mandal: Bhainsa, Dist. Nirmal, Telangana State** intended to deposit his title deeds of the over the property of the open plot no.61(VLTN/Assessment No.2109608167) in Sy.No.219/1/61 admeasuring 1200.00 Sq feet= 133.33 Sq.yards situated at Rahul Nagar, Bhainsa town, within the municipality Bhainsa, Mandal: Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by North:Plot No.58, South: Plot No.62, East: Plot No.60, West: 20'wide road, at Present **Sri.Suryavamshi Deepak S/o. Laxman** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal,
Dist. Nirmal 504106, Cell:9959298938

PUBLIC NOTICE

All the general public hereby informed that **Shaik Iqbal S/o. Shaik Azeemuddin, Occ: Business R/o.H.No.4-3-58/6a/8, Rahul Nagar, Bhainsa, Dist., Nirmal,** intended to deposit his title deeds of the over the property of the open plot no.02 in Sy.No. 219/1/14 (Assessment No. 1096003102) admeasuring 1200.00 Sq feet= 133.33 Sq.yards =111.47 meters situated at Bhainsa town, within the municipality Bhainsa, Dist.Nirmal, Telangana State which is bounded by North:Plot No.3, South: Plot No.1, East: neighbours plot, West: 30'wide road, at Present **Shaik Iqbal S/o. Shaik Azeemuddin** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

Sd/-J. KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal,
Dist. Nirmal 504106, Cell:9959298938

అన్నదాతల ఆగ్రహం

- కాంగ్రెస్ విధానాలపై మండిపాటు
- ఆ నాయకుల మాటలు విని మోసపోయం
- దీక్షకు తరలివచ్చిన రైతులు
- హామీలు అమలు చేసేంతవరకు వెంటపడుతాం
- మాజీ మంత్రి జోగు రామన్న
- భైంసా, ఖానాపూర్‌లో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, జాన్సన్ నాయక్

భైంసా : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

ఆదిలాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్రాంతిభవనం ఎదుట శనివారం నిర్వహించిన రైతుదీక్షకు ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల రైతులు పెద్ద సంఖ్యలో తరలిపచ్చారు. దీక్షలో పలువురు రైతులు మాట్లాడుతూ.. తాము పడుతున్న కష్టాలను తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా రైతుల కోసం చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాసంగి ముగిసినా రైతు బంధు ఇప్పటి వరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.15 వేలు, రూ. 2 లక్షల రుణమాఫీకి అతీగతీ లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, కరెంటు సరిగా రావడం లేదని, లో వోల్టేజీతో మోటర్లు కాలిపోతు న్నా పట్టించుకునే దిక్కులేకుండా పోయిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు రైతులకు ఏ సమస్యా రాలేదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదాతలకు పెద్దన్న లా ఉంటూ అండగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. పరిపాలన చేతకాని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ కుర్చీల నుంచి దిగిపోవాలని సూచించారు. వర్షాలతో నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం చేయడంలో ముందు ఉంటుందని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టే ఆందోళనకు అండగా ఉంటామని అన్నదాతలు తెలిపారు.

హామీలు నెరవేర్చేదాకా వెంటపడుతాం : మాజీ మంత్రి రామన్న

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా వెంటపడుతామని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. కాంగ్రెస్ 420 హామీలు ఉండగా, అందులో వ్యవసాయ రంగానికి సంబంధించి 31 హామీలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలుకాలేదని, సోనియా గాంధీ పుట్టినరోజు డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అది ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా పథకంలో భాగంగా రూ.15 వేలు రాకపోగా, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు కూలీలకు రూ.12 వేలు, రైతులకు రూ.3 లక్షల వడ్డీ లేని రుణాలు, పంటలకు బోనస్, వ్యవసాయరంగానికి ఉపాధి హామీ అనుసంధానం లాంటి విషయాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరిపోయిందని మండిపడ్డారు. ఈ దీక్షలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, నాయకులు, యూనిస్ అక్బానీ, రోకండ్ల రమేశ్, లింగారెడ్డి, మార్నెట్టి గోవర్ధన్, ప్రమోద్ రెడ్డి, రవుత్ మనోహర్, దాసరి రమేశ్, గంద్రత్ రమేశ్, జగదీష్, మెట్టు ప్రహ్లాద్, అలాల అజయ్, యాసం నర్సింగరావు, విజ్జిగిరి నారాయణ, వేణుగోపాల్ యాదవ్, స్వరూప, మమత, రైతులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ప్లకార్డు పట్టుకొని నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ నాయకులు, రైతులు

దీక్షకు తరలిన నాయకులు, రైతులు..

గుడిహత్నూర్, ఏప్రిల్ 6 : జిల్లా కేంద్రంలో రైతు దీక్ష కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేంద్రె న్యాను, నాయకులు ఆడే శీల, జాదవ్ రమేశ్, జాదవ్ భీంరావ్, కేంద్రె వెంకట్‌రావ్, తెలంగె మాధవ్, బేర దేవన్న, సర్పంచులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు..

భైంసా, ఏప్రిల్ 6 : భైంసా పట్టణం బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట చేపట్టిన రైతు దీక్షలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడారు. ఎండిన పంటలకు రూ. 25 వేల పరిహారం అందివ్వాలని, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టి మద్దతు ధరతో పాటు కాంగ్రెస్ ఇస్తామన్న క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు డిమాండ్ చేశారు. ఇక్కడ పార్లమెంట్ ఎన్నికల ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ పీ. రమాదేవి, విలాస్ గాదేవార్, డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, నాయకులు నంగి రాజేశ్, ఎన్నెల అనిల్, చరణ్, పడకంటి దత్తు, పోశెట్టి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో జాన్సన్ నాయక్..

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 6 : ఖానాపూర్‌లో రైతు మహాధర్నా కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాలతోనే రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రైతులకు అండగా ఉండే బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి రాజగంగన్న, కడం జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఖానాపూర్ మాజీ జడ్పీటీసీ రామూనాయక్, కడం మాజీ ఎంపీపీ రాజేశ్వర్ గౌడ్, ఖానాపూర్, పెంబి, కడం, దస్తురాబాద్ మండలాల నాయకులు గౌరీకర్ రాజు, శనిగారపు శ్రావణ్, కొక్కుల ప్రదీప్, పుప్పాల గజేందర్, కొడారి గోపాల్, కరిపె శ్రీనివాస్, గంగారెడ్డి, అనుగుల రాజేశ్, సల్ల నరేందర్, కుర్మ మల్లేశ్, రామిడి మహేశ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి సన్మానం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 6 : ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేస్తున్న ఆత్రం సక్కును శనివారం నిర్మల్ బీఆర్ఎస్‌నాయకులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంపై గులాబీ జెండాను ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మారుగొండ రాము, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సుభాష్‌రావు తదితరులున్నారు.

కూచిపూడిలో చిన్నారుల ప్రతిభ

అవార్డు అందుకుంటున్న దాసరి ఆనంది

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 6 : హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో మయూరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కూచిపూడి నృత్యంలో నిర్మల్ పట్టణానికి చెందిన దాసరి ఆనంది ఇండియన్ హానరబుల్ అవార్డును అందుకుంది. ఇప్పటికే ఆనంది కూచిపూడిలో గిన్నిస్ ప్రదర్శలో పాల్గొని అవార్డును సొంతం చేసుకుంది. ప్రతిభ చూపిన చిన్నారిని స్వరూపిణి నృత్య కళాక్షేత్ర శిక్షకురాలు నవ్య, పట్టణ ప్రజలు అభినందించారు.

మెరుగైన వైద్యం అందించాలి

రికార్డులు పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌వో మనోహర్

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 6 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే గర్భిణులకు మెరుగైన వైద్యం అందించాలని అడిషనల్ డీఎంహెచ్‌వో కుడిమేత మనోహర్ అన్నారు. ఇంద్రవెల్లి పీహెచ్‌సీతోపాటు ఈశ్వర్‌నగర్ వేల్నెస్ సెంటర్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజు వారీగా నమోదవుతున్న ఓపీతోపాటు పలు రకాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు శ్రీకాంత్, సీహెచ్‌వో సందీప్, హెల్త్‌సూపర్ వైజర్ జాదవ్ శ్రీనివాస్, హెచ్‌ఈవో తులిసీదాస్, పీహెచ్ఎన్ జ్యోతి, ఎంఎల్‌హెచ్‌పీ పూజా, ఏఎన్ఎం సేవంత, ఆశ కార్యకర్త పార్వతి తదితరులు పాల్గొన్నారు.

నేడే ఆదర్శ ఎంట్రెన్స్

కుంటాల, ఏప్రిల్ 6 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శపాఠశాలలో 2024-25 విద్యా సంపత్సరానికి 6 నుంచి 10వ తరగతిలో అడ్మిషన్ల కోసం ఎంట్రెన్స్ టెస్ట్ ఆదివారం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్లు శ్రీనివాస్‌ప్రసాద్, శ్రీకాంత్, డీవోలు ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంటర్-ఏ లో 230, సెంటర్-బీ లో 230 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని వెల్లడించారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పనులు పకడ్బందీగా నిర్వహించాలి

కుంటాల, ఏప్రిల్ 6 : గ్రామాల్లో రోజువారీ పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన మండలంలోని అంబకంటి తండా, కుంటాల గ్రామపంచాయతీలను తనిఖీ చేశారు. జీపీ రికార్డులు, నర్సరీ, డంప్ యార్డు, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్‌లను పరిశీలించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూసుకోవాలని, వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కుంటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఇక్కడ ఎంపీడీవో రహీం, ఏపీవో నవీన్, కార్యదర్శి రాజబాపు, పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

ముగ్గురి ఆత్మహత్య

భైంసాటౌన్, ఏప్రిల్ 6 : కుంసర గ్రామానికి చెందిన నక్కవాడ్ మాధవరావు (55) మద్యం మత్తులో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, మాధవరావు రెండు రోజుల నుంచి విపరీతంగా మద్యం తాగుతూ కుటుంబీకులతో గొడవ పడుతున్నాడు. శనివారం విపరీతంగా మద్యం తాగి క్షణికావేశంలో ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. కుమారుడు నక్కవాడ్ పవన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యానికి బానిసై..

భైంసా, ఏప్రిల్ 6 : పట్టణంలోని కిసాన్‌గల్లీకి చెందిన కుంబసరం సాయినాథ్ (50) శుక్రవారం రాత్రి ఉరేసుకొని మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. సాయినాథ్ మద్యానికి బానిసై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. కుటుంబీకులు గమనించి దవాఖానకు తరలించేలోపే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

పెండ్లి కావడం లేదని..

బోథ్, ఏప్రిల్ 6 : పెండ్లి కావడం లేదని మనస్తాపం చెందిన బోథ్‌లోని న్యూ కాలనీకి చెందిన యువకుడు జాదవ్ జ్ఞానేశ్వర్ (21) శనివారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు. శనివారం ఇంట్లో ఉరేసుకున్నాడు. తల్లి జాదవ్ సునిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మక్క పంట పరిశీలన

ఎదులాపురం, ఏప్రిల్ 6 : మన్నూర్, పార్టీ(బీ), సిర్సన్న గ్రామాల్లో హైబ్రీడ్ మక్క పంటను కరీంనగర్ వ్యవసాయ పరిశోధనాస్థానం శాస్త్రవేత్తలు మంజులత, శ్రావణి, ఉష, కేవీకే శాస్త్రవేత్తలు ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ శనివారం పరిశీలించారు. రైతులకు చిరుసంచులను అందజేశారు. మక్క ప్రస్తుతం కంకి దశలో ఉన్నదని, కత్తెరపురుగు ఉధృతి తక్కువగా ఉండి రోగాలు లేవని వారు తెలిపారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

లక్ష్మణచాంద, ఏప్రిల్ 6: ఉపాధిహామీ కూలీలు ఎండల తీవ్రత పెరుగుతున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్‌డీవో విజయలక్ష్మి సూచించారు. శనివారం రాచాపూర్ ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. ఉదయం త్వరగా వచ్చి ఎండ తీవ్రత పెరుగకముందే పనులు ముగించుకోవాలని సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఇక్కడ ఏపీవో దాసరి ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు, చిన్నారులకు టీకాలు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 6 : అంకోలి పీహెచ్‌సీ పరిధి చిచ్‌ధరి ఖానాపూర్ సెంటర్ పరిధిలో గల హత్తిగుట్ట, మారుగూడ, బోరింగూడ, కొలం గిరిజన గ్రామాల్లో గర్భిణులు, చిన్నారులకు టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య పర్యవేక్షకులు మర్సకోల లక్ష్మీబాయి, బీ సుభాష్, హెల్త్ అసిస్టెంట్స్ పవర్ ప్రేమ్‌సింగ్, నారాయణ, సత్యవతి, శైలజ, ఆశ కార్యకర్తలు లక్ష్మి, అరుకుబాయి పాల్గొన్నారు.

తాగునీరు అందించండి

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 6 : జిల్లాకేంద్రంలో తాగునీటి సమస్యలున్న చోట సత్వరమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఖమర్ అహ్మద్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని 10, 11, 12 వార్డుల్లో బల్దియా సిబ్బందితో కలిసి చేతి పంపులను పరిశీలించారు. పాడైన చేతి పంపులకు మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.

జొన్న కొనుగోలు చేయాలి

బోథ్, ఏప్రిల్ 6 : రైతుల జొన్న పంట మొత్తాన్ని పరిమితులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తహసీల్ కార్యాలయంలో డీటీ మలేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఎకరానికి 8.85 క్వింటాళ్ల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయాలని పరిమితి విధించడం సరికాదన్నారు. ఒక్కో రైతుకు 12 నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటినా కష్టపడి పండించిన పంట కొనుగోళ్లలో పరిమితులు విధించడంపై మండిపడ్డారు. ఆత్మ మాజీ చైర్మన్ మల్లె పూల సుభాష్, వెంకటరమణాగౌడ్, నరేందర్, బుచ్చన్న, రాయలు, చంద్రశేఖర్‌రెడ్డి, ఆడెం భీంరావు పాల్గొన్నారు.

లంబాడీలు ఐక్యంగా ఉండాలి

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 6 : లంబాడీలు ఐక్యంగా ఉండాలని ఆ ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయ కర్త జాదవ్ రమేశ్ నాయక్ అన్నారు. నియోజకవర్గ సమన్వయ కర్త జాదవ్ రవి కిరణ్ నాయక్ ఆధ్వర్యంలో ఎక్స్‌రోడ్ లింగోజి తండాలో శనివారం సమావేశం నిర్వహించారు. పార్లమెంటరీ నియోజకవర్గ లంబాడీ ఐక్యవేదిక ఇన్‌చార్జిగా ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందన భూక్యా గోవింద్ నాయక్‌ను నియమించారు. లంబాడీ ఐక్యవేదిక ఇంద్రవెల్లి జోనల్ సమన్వయకర్త జాదవ్ వసంత్‌రావు నాయక్, ఆడే సునిల్ నాయక్, ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి సేవాదాస్ నాయక్, కన్వీనర్ జాదవ్ వినోద్ నాయక్, ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి బానోత్ రవీందర్ నాయక్, బంజారా యువసేన నాయకుడు రాథోడ్ మహేందర్ నాయక్, జాదవ్ పండిత్ నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ బాసు నాయన్, ఉపాధ్యాయులు సంఘం కార్యదర్శి చౌవాన్ రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తాంసి(తలమడుగు), ఏప్రిల్ 6 : సుంకిడి-సాయిలింగి గ్రామాల మధ్యలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్రలోని పిప్పల్‌గావ్‌కు చెందిన బెందారే గోపాల్ (35) మృతిచెందినట్లు ఎస్ఐ ధనశ్రీ తెలిపారు. పిప్పల్‌గావ్‌కు చెందిన కూలీలు గుర్నులే అంకుష్, గుర్నులే ఈశ్వర్, గోపాల్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి పని కోసం బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్ర వైపు వెళ్తున్న మ్యాక్స్ వాహనం అతివేగంగా వచ్చి వారిని ఢీ కొట్టడంతో గోపాల్ మృతిచెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని రిమ్స్ దవాఖానకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్‌వి పగటి కలలు

నిర్మల్ టౌన్, ఏప్రిల్6: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 14 సీట్లు గెలుచుకుంటామని పగటి కలలు కంటుందని బీజేపీఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలోని గాజులపేట్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. దేశంలో మోదీ న్యాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఓట్లు అడుగాలన్నారు. పార్టీ నాయకులు అంజుకుమార్, అయ్యన్నగారి భూమయ్య,రావుల రానాంధ్, రాజు, రాజేందర్, సత్యనారాయణ ఉన్నారు.

ఆరోగ్యానికి సూత్రాలు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 6: సంపూర్ణ ఆరోగ్యానికి ఆరోగ్య సూత్రాలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి అజేశ్‌కుమార్ సూచించారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా నిర్మల్ పట్టణం బంగల్‌పేట్ ఆరోగ్య కేంద్రంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో జడ్జి మాట్లాడారు. మంచి ఆరోగ్యానికి నిత్యం యోగా, వ్యాయామం చేయాలని, పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రాజలింగం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లింగాగౌడ్, డీవో నయనారెడ్డి, డిప్యూటీ మీడియా విస్తరణాధికారి రవీందర్, ఆరోగ్యాధికారి మనీషా, న్యాయవాది మధుకర్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

9న ఉగాది వేడుకలు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 6: కావేరి ఫౌండేషన్, తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రియదర్శినినగర్ కాలనీలోని లయన్స్ క్లబ్‌లో క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలను నిర్వహిస్తున్నట్లు సంస్థల అధ్యక్షులు డాక్టర్ అప్పాల చక్రధారి, హన్మంతు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి వితరణ, కవి సమ్మేళనం ఉంటుంద ని కవులు, కళాకారులు, రచయితలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కవులు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ముథోల్, ఏప్రిల్ 6: రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీఈవో సాయారెడ్డి సూచించారు. చింతకుంట, రువ్వి, బ్రాహ్మణ్‌గాం, ఆష్టా, విట్టోలి,